## గుట్టుగా బిట్ కాయిన్ చెల్లింపుల దందా

కమలాపూర్, డిసెంబర్ 20 : మండలంలోని గ్రామాల్లో బిట్‌కాయిన్ చెల్లింపుల దందా గుట్టుగా కొనసాగుతోంది. ఇటీవల ఒక్కో బిట్ కాయిన్ విలువ కోటి డాలర్లకు చేరడంతో అందులో ఇన్వెస్ట్ చేసిన వ్యక్తులు డబ్బులు డ్రా చేసుకునేందుకు అనేక మార్గాలు అన్వేషిస్తున్నారు. కాగా, లక్షకు పదివేల కమీషన్ ఇస్తామని బిట్‌కాయిన్‌లో ఇన్‌వెస్ట్ చేసిన వారు అమాయకుల పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్ ఫొటోలు తీసుకుని వారి పేరుతో బ్యాంకుల్లో ఖాతా తెరుస్తున్నట్లు తెలిసింది. ఖాతా తెరచి అందులోకి బిట్ కాయిన్ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమాయకులు లక్షకు పదివేల కమీషన్ వస్తుందని ఆశపడున్నట్లు తెలిసింది. లక్షల రూపాయలు అమాయకుల ఖాతాల్లో జమ చేస్తూ విత్ డ్రా చేసుకుని వెళ్లిపోతున్నట్లు సమాచారం.

## చోరీకి పాల్పడిన ఇద్దరు మహిళల అరెస్ట్

కమలాపూర్, డిసెంబర్ 20 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో చోరీకి పాల్పడిన దుగ్యాల శాంత, ఉండ్రాతి జ్యోతిని అరెస్ట్ చేసినట్లు సీఐ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. పోతరాజు కనుకయ్య ఇంట్లో చొరబడి రూ.20వేల విలువైన ఇత్తడి బిందెలు, రాగి వస్తువులు, ఫ్యాన్లు, ఇతర గృహ సామగ్రి దొంగిలించారని చెప్పారు. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన శాంత, జ్యోతి గ్రామాల్లో తిరుగుతూ చిత్తు కాగితాలు ఏరుకుంటారని, తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి సామగ్రి చోరీకి పాల్పడినట్లు వెల్లడించారు.

## భార్యను హత్య చేసిన భర్త

మడికొండ, డిసెంబర్ 20 : అమ్మవారిపేట గ్రామంలో భార్యను భర్తే హత్య చేశాడు. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. అమ్మవారిపేటకు చెందిన మైదం కొమురయ్య, సంతోష (55) దంపతులు. కొద్ది రోజులుగా భర్త కొమురయ్య ఏ పనీ చేయకుండా ఇంట్లో ఉంటున్నాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గురువారం ఇంటి వద్ద భోజనం చేసిన తర్వాత కొమురయ్య కుమారుడు రాజేశ్ తన భార్యను తీసుకుని అత్తవాళ్ల ఇంట్లో దింపి పనికి వెళ్లాడు. సాయంత్రం కోడలు ఇంటికి తిరిగి వచ్చేసరికి కొమురయ్య తన భార్య సంతోష మెడకు తాడు చుట్టి చంపుతుండడం చూసి పెద్దగా కేకలు వేయడంతో కొమురయ్య పరారయ్యాడు. కాగా, అప్పటికే సంతోష మృతి చెందింది. ఘటనా స్థలానికి ఇన్‌స్పెక్టర్ కిషన్ చేరుకుని పరిశీలించి పంచనామా చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఎంజీఎం దవాఖానకు తరలించారు. కుమారుడు రాజేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ రవి

IN THE COURT OF THE SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS UNDER PCR ACT-CUM-II Addl. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA

O.S.NO. 1093 Of 2024

Between:-
1. Etta Bhavani,
2. Marri Neeraja
3. Kasarla Rajini
... Petitioners/Plaintiffs
And
1. The District Educational Officer, Hanumakonda
2. The Account General, (A & E) Telangana state, Hyderabad
3. The Commissioner & Directorate of School Education, Hyderabad
4. The State of Telangana through District Collector, Hanumakonda.
5. To whom so ever it may concern
...Respondents/Defendants

To
R-5: -To Whom so ever it may concern.

NOTICE

Whereas the above-named plaintiffs have filed a suit for declaring them as legal heirs to the deceased **Iytha Martha, W/o Kasarla Veera Reddy**. If any person/persons have any objection, may file their objections in writing before the above-mentioned Hon'ble court on **10-01-2025 at 10.30 a.m.** either personally or through an Advocate withdue objections.
If nobody appears before the said court on the above-said date the plaintiffs will be declared as legal heirs as prayed for, deeming as nobody will have objections in this regard.

//BY ORDER OF THE COURT//
Sd/- **K. KRUPAKAR RAO,**
Advocate - Ph.No.9849570578.
H. No. 2-8-665, Excise Colony,
Hanamkonda, Enrl. No. TS/351/1991

## వృద్ధులు, దివ్యాంగులు ధైర్యంతో ఉండాలి

హనుమకొండ, డిసెంబర్ 20 : వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ధైర్యంతో ఉండాలని, వారి రక్షణకు పోలీస్ శాఖ తోడ్పాటు అందిస్తుందని అడిషనల్ డీసీపీ రవి అన్నారు. శుక్రవారం సుబేదారిలోని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆవరణలో సేవా సమితి, వనం మహిళా సంఘం ఆధ్వర్యంలో సీఈవో సిస్టర్ నిర్మల అధ్యక్షతన సంఘీభావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల సంరక్షణలో పిల్లలు బాధ్యతారహితంగా ఉంటున్నారన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీసులకు సమాచారం అందిస్తే రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు దుప్పట్లు, సామగ్రి అందజేశారు. జిల్లా సంక్షేమాధికారి జయంతి, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు, సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, ఐసీపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్, బాలరక్షభవన్ కో ఆర్డినేటర్ అవంతిక పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**DOCUMENT MISSING**
I MOHAMMAD RAJIYA @ RAJIYA, W/o. LATE: RAJAK.R/o. H.No. 5-02, THORRUR VILLAGE, PALAKURTHY MANDAL, JANGAON DIST. My Original Registered Open plot 95.05 Sq.yds **Doc.No. . 1206/2010, Dt: 22-05-2010 SRO KODAKANDLA** is Missing While i was travelling from Palakurthy to Thorrur I am unable to trace. So can found it Please **Call 8886846370.**

**LOSS OF PASSPORT**
I, **VANGALA RAMYA PRATYUSHA D/o. VENKATA NARENDRA KUMAR VANGALA** , H.No. 2-7-439, Excise colony, Hanmakonda, Hanamakonda dist. I Lost my **passport, vide passport No. R3122529, issued on 4-10-2017, valid upto 3-10-2027,** at my above house, and not tracedout till today. If anyone see my Passport pl inform
**Cell : 9908363452.**

**PLOTS FOR SALE**
★**80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని** గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

**PLOTS FOR SALE**
★**Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# అమిత్ షాపై కేసు నమోదు చేయాలి

- మంత్రి పదవి నుంచి తొలగించాలి
- వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- జిల్లాలో పలు చోట్ల కేంద్ర మంత్రి దిష్టిబొమ్మల దహనం

హనుమకొండ చౌరస్తా : అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మాల సంఘం నాయకులు

ఆత్మకూరు/ధర్మసాగర్/మడికొండ/హనుమకొండ చౌరస్తా/కాజీపేట, డిసెంబర్ 20 : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షాపై రాజద్రోహంతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో సీఐ సంతోశ్‌కుమార్‌కు డీబీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్, చుంచు నగేశ్, రజనీకాంత్ పాల్గొన్నారు. ధర్మసాగర్‌లో అమిత్ షా దిష్టిబొమ్మను దళిత హక్కుల పోరాట సమితి దహనం చేశారు. డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రెంటాల దేవా, మండల కార్యదర్శి రాజారపు రత్నం, కొట్టె వెంకటేశ్, దేవన్న పాల్గొన్నారు. మడికొండలో అంబేద్కర్ సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్, అంకేశ్వరపు కుమారస్వామి, జానపట్ల సారయ్య, జిట్ట అనిల్, కిషన్ పాల్గొన్నారు. అమిత్ షా వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని గ్రేటర్ వరంగల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ పనికెల శ్రీనివాస్, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి నాయకుడు దండు మోహన్, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ ఇన్‌చార్జి పండు డిమాండ్ చేశారు. అంబేద్కర్ జంక్షన్‌లో షా దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించి, ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పానుగంటి లక్ష్మీనారాయణ, సాదు కుమారస్వామి, సురాశి విక్రమ్, కాళేశ్వరపు రాము, కడారి కుమార్, ఐలయ్య, సంపతి రఘు, కునమళ్ల అనిత, దాసరి రాజేశ్వరి, ఆకుల సుగుణ పాల్గొన్నారు. కేంద్ర మంత్రిని పదవి నుంచి డిస్మిస్ చేయాలని కాజీపేట చౌరస్తాలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మర్యాల కృష్ణ ధర్నా నిర్వహించారు. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు ధర్నా చేస్తున్న ఆందోళనకారులను అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. సంఘం సభ్యులు పప్పల గోవర్ధన్, తండమల్ల వేణు, ఈసారపు సత్యనారాయణ పాల్గొన్నారు.

## రేపు జేఎన్ఎస్‌లో వాలీబాల్ సెలక్షన్స్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 20 : సీఎం కప్ పోటీల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ సెలక్షన్స్ ఈ నెల 22న ఆదివారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. సంబంధిత పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్‌వి తీసుకొనిరావాలని, వివరాలకు 9848876765, 9010793829, 9440946571, 9440529916లో సంప్రదించాలని కోరారు.

## ఏకశిల పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వినతి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 20: హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ సమీపంలో ఉన్న ఏకశిల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో వాసంతికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఎంఈవో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా యాజమన్యానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేయూ విద్యార్థి నాయకుడు తిరుపతి ఉన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జ్యోతి

## ఆర్ట్స్ కాలేజీలో ఎన్నికల నిర్వహణపై అవగాహన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 20 : భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వాణ విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం కాలేజీలో 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ.. గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కలిగి ఉన్న దేశంలో గడిచిన 75 సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణలో అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఇప్పుడు ఒకే నేషన్.. ఒకే ఎన్నిక అనే విధానాన్ని కేంద్రం ముందుకు తీసుకువచ్చిందన్నారు. రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకుడు సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్, కర్ణాకర్, వీరస్వామి, శేషు, ఫిరోజ్, లింగయ్య, చారి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 20 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటనెన్స్ నేపథ్యంలో వడ్డేపల్లి ఫీడర్‌లో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## మైక్రోబయాలజీలో జ్యోతికి డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 20 : హనుమకొండ కిషన్‌పురలోని చైతన్య(డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) మైక్రో బయాలజీ విభాగ పరిశోధకురాలు పొట్ట జ్యోతికి డాక్టరేట్ ప్రకటించారని వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి జగదీశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుమార్‌పల్లికి చెందిన జ్యోతి ప్రొఫెసర్లు శ్రీలత, రాజేందర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. జ్యోతి ఇప్పటివరకు 7 అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు సమర్పించారు.

### మ్యాథమెటిక్స్‌లో రాధికకు..

కాకతీయ యూనివర్సిటీ మ్యాథమెటిక్స్‌లో బైరగోని రాధికకు డాక్టరేట్ వచ్చింది. కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీహరిరావు పర్యవేక్షణలో ఆమె సబ్మిట్ చేసిన 'స్టడీ ఆఫ్ వేవ్ ప్రొపగేషన్ ఇన్ పోరో ఎలాస్టిక్ స్పిరికాల్ సెల్స్ అండ్ లేయర్డ్ మీడియం' థీసిస్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రస్తుతం రాధికా సుబ్బలక్ష్మి ట్రస్ట్ వారి రిశి ఇంజినీరింగ్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

## దేశ నిర్మాణంలో విద్యార్థులే కీలకం..

హనుమకొండ, డిసెంబర్ 20 : దేశ నిర్మాణంలో విద్యార్థులే కీలక భూమిక పోషిస్తారని వరంగల్ జిల్లా న్యాయవాదుల అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయవాది గంధం శివ తను తల్లిదండ్రులు గోపాల్ – సారమ్మ జ్ఞాపకర్థం పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ సురేశ్, భారతి, అడ్వకేట్ శివశంకర్, ఎంఈవో నెహ్రూ నాయక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున సీపీ అంబర్ కిశోర్ ఝా

## విద్యార్థులు స్కిల్స్ పెంపొందించుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

హసన్‌పర్తి, డిసెంబర్ 20 : విద్యార్థులు స్కిల్స్ పెంపొందించుకోవాని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా సూచించారు. భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో టెక్‌క్వెస్ట్–24 వేడుకలను సీపీతో కలిసి ఎస్వీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాలు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు కళాశాలకు ప్రారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి విద్యార్థులకు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐడియేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, హ్యాకథాన్ పోస్టర్, పేపర్ ప్రజెంటేషన్‌పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ట్రైనీ ఐపీఎస్ మోహన్‌బట్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డీఎస్పీ టీజీఎన్ఏబీ సైదులు, సీఐ రవికుమార్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కాజీపేట, డిసెంబర్ 20 : కాజీపేట పట్టణం 47వ డివిజన్ పరిధిలోని బాపూజీనగర్‌లో పాస్టర్ దుబాసి జాషువా ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, జవాన్ అరికిల్ల వెంకటస్వామి, చిట్యాల మహేశ్, కాళేశ్వరం మునినాథ్, గోల్కొండ రమా, మాతంగి రజిని తదతరులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు

సుబేదారి, డిసెంబర్ 20 : నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి రౌడీషీటర్లను హెచ్చరించారు. హనుమకొండ పోలీసు స్టేషన్‌లో గురువారం పలువురు రౌడీషీటర్లకు ఏసీపీ కౌన్సెలింగ్ చేశారు. వారి దినచర్యలపై నిఘా ఉంటుందని, కష్టపడి పనిచేసుకొని కుటుంబసభ్యులతో సంతోషంగా గడుపాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీశ్ పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంకులు టీజీవీలో విలీనం

సమావేశంలోమాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 20 : భారత ప్రభుత్వ 'వన్ స్టేట్ వన్ ఆర్ఆర్‌బీ' లక్ష్యంలో భాగంగా 2025 జనవరి ఒకటో తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ)లు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో(టీజీబీ) విలీనం అవుతున్నట్లు ఏపీజీవీబీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ దయాకర్‌తో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 493 ఏపీజీబీ బ్యాంకు శాఖలను తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు చెప్పారు. బ్యాంకుల విలీనం నేపథ్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు బ్యాంకింక్ సర్వీసులు (యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ లాంటివి) అందుబాటులో ఉండవన్నారు. కస్టమర్లకు కలిగే ఈ అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు. 27వ తేదీలోగా కస్టమర్లు తమ లావాదేవీలను పూర్తి చేసుకోవాలని కోరారు. జనవరి ఒకటవ తేదీ నుంచి అన్ని సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. బ్యాంకులు విలీనం అయినప్పటికి బ్యాంకు ఖాతా నంబర్లు మారవన్నారు. బ్యాంకు చెక్కు బుక్కులు, ఏటీఎం కార్డులు మారనున్నాయని, అడ్రసుకు పంపించనున్నట్లు తెలిపారు. కేజీవీబీ బ్యాంకు కస్టమర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రీజినల్ మేనేజర్ జీపీఎస్ చైతన్య కుమార్, యశ్వంత్, శశికాంత్ పాల్గొన్నారు.

# 'కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం సిగ్గుమాలిన చర్య'

కేయూ మొదటి గేటు వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 20 : కేటీఆర్‌పై కేసు నమోదు చేయడం సిగ్గుమాలిన చర్య అని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మండిపడ్డారు. కాకతీయ యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి నాయకులను అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. కక్షపూరితంగా కేటీఆర్‌ను జైలుకు పంపించాలనే దురుద్దేశంతోనే రేవంత్‌రెడ్డి ఇవాళ ఏసీబీతో కేసు ఫైల్ చేయించడం సిగ్గుచేటన్నారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి కేటీఆర్ జోలికి వస్తే తెలంగాణ అగ్గిగుండంలా మారుతుందని హెచ్చరించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్స్ అరూరి రంజిత్, పిల్లల నాగరాజు, నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, రాసురి రాజేశ్, మహేశ్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

### తీవ్రంగా ఖండించాలి..

కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదును తీవ్రంగా ఖండించాలని బీఆర్ఎస్ జిల్లా నేత చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ఆరు గ్యారెంటీలు ఇవ్వలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక ఇలా డైవర్షన్ రాజకీయాలకు తెరలేపి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదన్నారు. 2023లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాద్‌ను ఫార్ములా ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణమని, ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ నగరాలైన న్యూయార్క్, లండన్, బెర్లిన్, బీజింగ్ సరసన హైదరాబాద్‌ను నిలబెట్టింది కేటీఆర్ అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేవలం కక్షసాధింపు దిశగా ఈ రేసును రద్దుచేసి ఇప్పుడు అక్రమ కేసులు నమోదు చేయడం రేవంత్‌రెడ్డి దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి

కాజీపేట, డిసెంబర్ 20 : ఇండ్ల స్థలాలు, పట్టాలు, డబుల్ బెడ్ రూమ్‌లు పంచాలని నగరంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను ప్రజలు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య కోరారు. ఫాతిమానగర్‌లో శుక్రవారం జంపాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలు ఇండ్లు లేక, పెరుగుతున్న ధరలతో నిత్యావసర వస్తువులు కొనలేక, విద్య, వైద్యం చేయించుకోలేక నానా కష్టాలు పడుతున్నారన్నారు. అద్దె ఇండ్లల్లో చనిపోతే శవాన్ని ఇంట్లో ఉండనివ్వకుండా యజమానులు వెళ్లగొడుతున్నారన్నారు. నాయకులు తొట్టె మల్లేశం, తిక్క సాంబయ్య, కూరం దేవేందర్, సునీత, రజిత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

అక్కంపేటలో ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

ఆత్మకూరు/ఎల్కతుర్తి, డిసెంబర్ 20 : జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద అక్కంపేట గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం పరిశీలించారు. ప్రతి అంశాన్ని వెబ్‌సైట్‌లో తప్పులు లేకుండా నమోదు చేయలని పంచాయతీ కార్యదర్శి సంపూర్ణను ఆదేశించారు. ఇప్పటి వరకు గ్రామంలో 995 ఇళ్లకు 187 ఇండ్లల్లో సర్వే పూర్తి చేశామని అధికారులు చెప్పగా, మిగిలిన వాటిని ఈ నెలఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎల్కతుర్తితో పాటు చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మడిపల్లి రోడ్డులో ఐఐటీ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని పరిశీలించారు. మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఆర్ఐ సదానందం ఉన్నారు.

## గ్రామాల్లో పశువుల పాకల నిర్మాణం : డీఆర్డీవో

దామెర, డిసెంబర్ 20 : మండలంలోని ల్యాదెళ్ల, దామెర గ్రామాల్లో పశువుల కోసం ఈజీఎస్ పథకం కింద పాకల(షెడ్స్) నిర్మాణాలను చేపడుతున్నట్లు డీఆర్డీవో మేన శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో ఒక్కో పాక నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.80వేల చొప్పున మంజూరు చేయగా, డీఆర్డీవో పనులను ప్రారంభించారు. అంతకుముందు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెంపకం చురుగాగ నడుస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్య